అగ్రి పరీక్ష..రైతుకు రక్ష

- రైతులకు అందుబాటులో సమగ్ర వ్యవసాయ ప్రయోగశాల
- డాక్టర్ వైఎస్సార్ అగ్రిటెస్టింగ్ ల్యాబ్ ద్వారా పరీక్షలు
- ఫర్టిలైజర్స్, పెస్టిసైడ్స్ నాణ్యత పరీక్షలు
- పరీక్షా ఫలితాలతో రైతులకు మేలు



పామర్రులోని డాక్టర్ వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్

పామర్రు: తక్కువ ఖర్చుతో ఎక్కువ దిగుబడులు సాధించినప్పుడే రైతులు ఆర్థిక పురోభివృద్ధి సాధిస్తారు. ఈ లక్ష్య సాధనకు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌లను సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసి రైతుల అభ్యున్నతికి కృషి చేస్తోంది. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులలో మేలైనవి సాగులో వినియోగించాలనే లక్ష్యంతో ఈ సమగ్ర వ్యవసాయ ప్రయోగశాలను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది.

నియోజకవర్గంలో..

నియోజకవర్గ కేంద్రమైన పామర్రులో రూ.55 లక్షలతో స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డు ప్రాంగణంలో ఈ ప్రయోగశాలను 2021 జూలై నెలలో ప్రారంభించారు. దీని ద్వారా నియోజకవర్గంలోని 105 గ్రామాల్లో రైతులు సాగు చేసే పంటల విత్తనాల నాణ్యతను పరీక్షించడమే కాకుండా రీజినల్ కార్యాలయం నుంచి వచ్చే విత్తనాలను కూడా పరీక్షించడం జరుగుతోంది. రైతులు గతంలో ఈ పరీక్షలు చేయించుకోవాలంటే దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వచ్చేది. ప్రస్తుతం విత్తన నాణ్యత తెలుసుకునేందుకు నియోజకవర్గ కేంద్రం వస్తే విత్తనాల నాణ్యతాప్రమాణాలను పరిశీలించి ఫలితాలను త్వరిత గతిన అందజేయటం జరుగుతోంది.

వీటికే పరీక్షలు ...

ఈ ప్రయోగశాలలో వరి, మినుము, పెసర, పిల్లి పెసర, జనుము, మొక్కజొన్న, పత్తి, మిరప, రాగులు, సజ్జలు తదితరాలతో పాటు కూరగాయల విత్తనాల నాణ్యతను ఇక్కడ పరీక్షిస్తున్నారు. పరీక్షించే విత్తనాలను నాలుగు రకాలుగా విభజిస్తారు. ఏసీటీ నమూనాలుగా స్థానిక వ్యవసాయ శాఖ అధికారుల నుంచి రీజినల్ కార్యాలయాలకు చేరిన నమూనాలను ప్రత్యేకంగా కోడింగ్ ఇచ్చి పరీక్షిస్తారు. ఆర్‌బీకే ద్వారా వచ్చిన నమూనాలను పరీక్షించడం, రైతుల నుంచి వచ్చిన విత్తన నమూనాలు, ట్రేడ్ శాంపిల్స్‌లుగా విభజించి పరీక్షలు నిర్వహిస్తారు.



ప్రయోగశాలలో ఎరువుల నాణ్యతను పరిశీలిస్తున్న సిబ్బంది

ఇప్పటి వరకు వచ్చిన ఫెర్టిలైజర్స్ శాంపిల్స్ వివరాలు..

సంవత్సరం	ఏసీటీ శాంపిల్స్	ఆర్‌బీకే శాంపిల్స్	ఫార్మర్ శాంపిల్స్	ట్రేడ్ శాంపిల్స్
2021-22	23	0	2	0
2022-23	75	0	0	0
మొత్తం	98	0	2	0
---------- సీడ్స్ ----------				
2021-22లో	46	0	2	0
2022-23లో	147	11	0	0
మొత్తం	193	11	2	0

రైతులకు మేలు..



పామర్రులో వైఎస్సార్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేయటం ఎంతో ఆనందంగా ఉన్నది. గతంలో విత్తనాలను పరీక్షించాలంటే విజయవాడ లోని భవాని పురం వెళ్లాల్సి వచ్చేంది. ప్రస్తుతం దగ్గరలోనే ల్యాబ్ ఉండటం వలన సమయం చాలా ఆదా అవుతోంది. రైతులు అందరికీ ఇది ఎంతో ఉపయుక్తంగా ఉంటుంది.

–వెంకటాద్రిరెడ్డి, రైతు, పామర్రు

అధునాతన పరికరాలతో..



ఆధునాతనమైన పరికరాలతో కచ్చితమైన ఫలితాలు పొందే విధంగా ప్రయోగశాలను ప్రభుత్వం ఏర్పాటు చేయటం జరిగింది. ప్రతీ రైతు దీనిని వినియోగించుకుని ఎరువులు, పురుగు మందులు, విత్తనాల నాణ్యతను పరీక్షించుకోవచ్చు. దీని వలన మంచి విత్తనాలను నాటి మెరుగైన పంట దిగుబడులు వస్తాయని అన్నారు.

–స్వర్ణలత, ఏడీఏ, పామర్రు

సద్వినియోగం చేసుకోవాలి



అగ్రి టెస్టింట్ లాబ్‌ను రైతులు అందరూ సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలి. అందుబాటులో ఉన్న ఈ పరీక్షా కేంద్రంలో సాగు చేస్తున్న పంట విత్తనాలను ఉచితంగా పరీక్షించుకుని నాణ్యతా ప్రమాణాలు తెలుసుకోవచ్చు అన్నారు. దీని వలన నాణ్యమైన విత్తనాలను నాటి మంచి దిగుబడులు సాధించవచ్చు.

–శ్రీదేవి, టెక్నికల్ ఏవో

భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీవ్రతం



మొవ్వలో వరలక్ష్మీ పూజ నిర్వహిస్తున్న భక్తులు



పమిడిముక్కల ఆలయంలో వరలక్ష్మీవ్రతంలో మహిళలు



కైకలూరు శ్యామలాంబ అమ్మవారి ఆలయంలో భక్తులు

పమిడిముక్కల: శ్రావణ శుక్రవారం వరలక్ష్మీవ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. వరలక్ష్మీ వ్రతాన్ని చేసుకొని ముత్తయిదువులకు వాయినాలు ఇచ్చారు. మంటాడ వేంకటేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ మాసం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. ఆలయ ఈవో మాధవీలత ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తోట్లవల్లూరు: వరలక్ష్మి వ్రత వేడుకలను మహిళలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా మండల వ్యాప్తంగా మహిళలు వరలక్ష్మి వ్రతాలను వేడుకగా నిర్వహించారు. లక్ష్మీదేవికి ప్రీతిపాత్రమైన పిండి వంటలు, నైవేద్యం, పూలు, పండ్లతో పూజలు జరిపారు. సకల శుభాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. తోట్లవల్లూరు వాసవీ ఆలయంలో అమ్మవారికి విశేషపూజలు జరిగాయి. పూజా కార్యక్రమాలను ఆలయ చైర్మన్ తాడికొండ ఉదయ సూర్య సుధాకర్ పర్యవేక్షించారు.

గుడివాడ టౌన్: శ్రావణ శుక్రవారాన్ని పురస్కరించుకుని పట్టణంలోని పలు దేవాలయాల్లో వరలక్ష్మీ వ్రతం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక బంటుమిల్లి రోడ్‌లో వేంచేసియున్న శ్రీ భీమేశ్వరస్వామి వారి దేవస్థానం (పెద్ద శివాలయం)లో శ్రీ పార్వతీ దేవిని శ్రీ లక్ష్మీదేవిగా అలంకరించి భక్తులకు దర్శనానికి ఉంచారు. స్థానిక నీలామహల్ రోడ్‌లో శ్రీ విజయదుర్గ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారిని మహాలక్ష్మి దేవిగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

మొవ్వ: మొవ్వ మండలంలోని గ్రామాల్లో శుక్రవారం శ్రావణ శోభ సంతరించుకుంది. మండలంలో పలు దేవాలయాల్లో భక్తులు వేకువ జాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించటంతో పండుగ వాతావరణం చోటు చేసుకుంది. అమ్మవారు శ్రావణ లక్ష్మిగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు అందుకున్నారు. కూచిపూడి, మొవ్వ, కోసూరు, పెదపూడి, కాజ, నిడుమోల, చిన ముత్తేవి, అయ్యంకి గ్రామాల్లోని అమ్మవారి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు వరలక్ష్మీ వ్రతం నిర్వహించి, ముత్తైదువులకు పండు తాంబూలాలు సమర్పించుకున్నారు.

ఘనంగా వరలక్ష్మీ వ్రతాలు

మండవల్లి: మండవల్లి, మండలంలోని లింగాల, పెరికెగూడెం, కొర్లపాడు, అప్పాపురం, భైరవపట్నం, లోకుమూడి, చావలిపాడు తదితర గ్రామాల్లో ఘనంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. శ్రావణ మాసంలో వరలక్ష్మీ వ్రతానికి ఎనలేని విశిష్టమైన ప్రాధాన్యత ఉంది. మహిళలు శుక్రవారం ఉదయం లక్ష్మీదేవి ప్రతిమను విశేషంగా పువ్వులతో అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

కైకలూరు: శ్రావణ మాసం రెండో శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతాన్ని మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. కైకలూరు శ్యామలాంబ ఆలయ క్షేత్రం భక్తులతో పోటెత్తింది. ఉదయం, సాయంత్రం వేలాదిగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారి ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శ్యామలాంబ దేవస్థాన చైర్మన్ గుర్రం రాంబాబు, రామలింగేశ్వర దేవస్థాన చైర్మన్ బూరుబోయిన మోహనరావు, ధర్మకర్తల మండలి పాల్గొన్నారు. ఆలయ ఈవో వీఎస్‌కే శేఖర్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

పెదపారుపూడి: మండలంలోని అన్ని గ్రామాల్లోని మహిళలు ఇంటి వద్ద శ్రావణ శుక్రవారం పురస్కరించుకుని వరలక్ష్మీ వ్రతాలు చేసుకున్నారు. మండలంలోని వానపాముల రామలింగేశ్వర స్వామి ఆలయంలో ఉన్న అమ్మవార్లకి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వెంట్రప్రగడ, యలమర్రు, తదితర గ్రామాల్లో దేవాలయాల్లో అమ్మ వార్లకు పూజలు నిర్వహించారు.

క్లుప్తంగా

వార్డు మెంబర్‌కు ఎమ్మెల్యే అభినందన

పమిడిముక్కల: మండలంలోని అలీనఖీపాలెం వార్డు మెంబర్‌గా గెలుపొందిన శాబానా జహాను ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అభినందించారు. పార్టీ నాయకులతో కలిసి అలీనఖీ పాలెంలో సత్కరించారు. గ్రామాభివృద్ధికి పాటుపడాలని జహాకు సూచించారు. గెలుపునకు సహకరించిన ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌కు జహా, పార్టీ శ్రేణులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు సజ్జాద్ అలీ, మర్రి దుర్గారావు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు దియానత్ అలీ, పార్టీ నాయకులు గొర్నెపూడి బుజ్జి పాల్గొన్నారు.

క్రీస్తు చూపిన మార్గంలో నడవాలి



పమిడిముక్కల: క్రీస్తు చూపిన మార్గంలో నడుచుకోవాలని వైఎస్సార్ సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కైలే జ్ఞానమణి అన్నారు. కపిలేశ్వరపురం గ్రామంలో శుక్రవారం జరిగిన సీయోను స్వర్ణ ప్రార్థన మందిర 21వ వార్షికోత్సవంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కేక్ కట్ చేసి, శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, సర్పంచ్ బులా నాగమణి, ఎంపీటీసీలు మరీదు రాజ్యలక్ష్మి, కంచర్ల అంకకుమారి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా సాయం



పామర్రు: గ్రామంలోని 20వ వార్డు బాపూజీపేటలో పామర్తి పెదగంగయ్య కుమార్తె కల్యాణి అనారోగ్యంతో గతంలో మృతి చెందింది. ఆమె కుటుంబానికి ప్రభుత్వం వైఎస్సార్ బీమా కింద రూ.లక్ష మంజూరు చేసింది. ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆదేశాల మేరకు మట్టి ఖర్చుల నిమిత్తం మృతురాలి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం మృతురాలి తల్లికి స్థానిక ఎంపీటీసీ, వైస్ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, వార్డు మెంబరు కూతాడి శిరేఖల చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు.

స్పందన ఫిర్యాదుపై ఆదేశాలు జారీ

మండవల్లి: మహిళా సర్పంచ్‌ల స్థానంలో వారి భర్త, కుటుంబ సభ్యులు అధికార హోదాలో కార్యక్రమాల్లో పాల్గొనకుండా తగు చర్యలు తీసుకోవాలని ఈఓపీఆర్డీ బి. ఆనంద్‌బాబు మండలంలోని కార్యదర్శులను శుక్రవారం ఆదేశించారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్య వేదిక భాస్కరరావు, అప్పారావు ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ప్రజాప్రతినిధిగా ఎన్నికైన మహిళలు అధికార హోదాలో ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనేలా తగు చర్యలు తీసుకోవాలని ఈఓపీఆర్డీ కార్యదర్శులను ఆదేశించారు.

చేంజ్ ఓవర్ బాక్స్ ఏర్పాటు



మండవల్లి: మండవల్లి స్టేషన్‌రోడ్డులో సర్పంచ్ మెండా ఝాన్సీ పర్యవేక్షణలో చేంజ్ ఓవర్ బాక్స్, మీటర్ బాక్స్ శుక్రవారం ఏర్పాటు చేశారు. చేంజ్ ఓవర్ బాక్స్ కాలిపోయిన నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన వాటిని ఏర్పాటు చేశారు. వైఎస్సార్ సీపీ నాయకుడు మెండా సురేష్, గృహ సారధి జంగం పాల్‌రాజు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పెదపారుపూడి: మండలంలో విద్యుత్ సబ్‌స్టేషన్, విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు విద్యుత్ శాఖ ఈఈ టి.రామకృష్ణ శుక్రవారం తెలిపారు. ఉదయం 8 నుంచి 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

- ఎమ్మెల్సీ జయమంగళ, ఎమ్మెల్యే డీఎన్నార్
- కొల్లేరు గ్రామాల్లో అభివృద్ధి పనులు
- పైపులైను పనులకు శంకుస్థాపన



జల్‌జీవన్ మిషన్ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యే

కైకలూరు: బ్రిటీష్ కాలం నుంచి ఇప్పటి వరకు కొల్లేరు గ్రామాల్లో అభివృద్ధికి నోచుకోని పలు రహదారుల ఆధునికీకరణతోపాటు మైక్రోవాటరు ఫిల్టర్లను పెద్ద ఎత్తున ఏర్పాటు చేస్తున్నామని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కొల్లేరు గ్రామాలైన శృంగవరప్పాడులో రూ.50 లక్షలు, గుమ్మళ్ళపాడులో రూ.32 లక్షలు, పందిరిపల్లిగూడెంలో రూ.28.38 లక్షల అంచనాలతో జల్‌జీవన్ మిషన్ కింద పైపులైను పనులకు వారు శుక్రవారం శంకుస్థాపనలు చేశారు. పందిరిపల్లిగూడెంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కేటాయించిన రూ.20 లక్షల నిధులతో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ ఈ మూడు గ్రామాల్లో దాదాపు రూ.కోటి 85 లక్షల నిధులతో వివిధ అభివృద్ధి పనులు చేయిస్తున్నామన్నారు. కొల్లేరు గ్రామాల్లో ప్రధానంగా కనిపిస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే విధంగా కార్యచరణ చేస్తున్నామని తెలిపారు. రెండు నెలల్లో సర్కారు కాలువపై నిర్మించిన వారధిని ప్రారంభిస్తామని చెప్పారు. కొల్లేరులో మూడు గ్రామాలకు కలిపి రింగు సెంటర్‌ను ఏర్పాటు చేస్తామని వివరించారు. ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ కొల్లేరు గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అడవి కృష్ణ, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, మండల పార్టీ అధ్యక్షులు భట్రాజు శివాజీ, సర్పంచ్‌లు సైదు వెంకటరమణ, ఘంటసాల భాగ్యలక్ష్మి, జయమంగళ కాసులు, ఎంపీటీసీ సభ్యులు నరేష్, ఘంటసాల నాగమణి, ఉప సర్పంచ్‌లు కొయ్య గంగయ్య, మేడిశెట్టి మహేష్, ఊడిమూడి పెద్దిరాజు, పీఏసీఎస్ అధ్యక్షులు నేపాల పోతురాజు, నాయకులు బలే సముద్రుడు, జగన్నాథం, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ శాస్త్రి, ఏఈ నాగబాబు, పంచాయతీ కార్యదర్శి శివన్నారాయణ, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు

అనివేటి మండపం పనుల పరిశీలన..

కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానం వద్ద శరవేగంగా జరుగుతున్న అనివేటి మండప పనులను ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ పరిశీలించారు. పనులపై సంతృప్తి వ్యక్తం చేశారు. సమీప జిల్లాలో ఇటువంటి అతిపెద్ద అనివేటి మండపం లేదని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా సెక్రటరీగా హరీష



హరీష

పెదపారుపూడి: మండలంలోని దోసపాడు గ్రామానికి చెందిన జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు మూల్పూరి హరీష వైఎస్సార్ సీపీ జిల్లా సెక్రటరీ ఎంపికయ్యారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ ఆశీస్సులతో ఈ ఎంపిక జరిగింది. మూల్పూరి హరీషకు జిల్లాలో పదవి రావటం పట్ల పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

మండల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయండి

–ఎంపీపీ కొడాలి సురేష్



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ సురేష్

గుడ్లవల్లేరు: మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఎంపీపీ కొడాలి సురేష్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ సురేష్ అధ్యక్షతన నిర్వహించారు. మండలంలోని వివిధ సమస్యలపై పలు శాఖల అధికారులతో ప్రజాప్రతినిధులు సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో ఎంపీడీఓ డి.శ్రీనివాస్, తహసీల్దార్ అబ్దుల్ రెహ్మాన్ మస్తానా, వైస్ ఎంపీపీ పోలగాని రమాదేవి, ఈఓపీఆర్డీ వి.దిలీప్ కుమార్, అధికార ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్‌ఎంపీల వైద్య సేవలు కీలకం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డీఎన్నార్, చిత్రంలో ఎమ్మెల్సీ జయమంగళ

కైకలూరు: సమాజంలో గ్రామీణ వైద్యులు అందిస్తున్న సేవలు అభినందనీయమని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. స్థానిక సీఎన్నార్ గార్డెన్‌లో గుడివాడ ఈవీఆర్ ఆస్పత్రి సౌజన్యంతో డాక్టరు ఈడ్పుగంటి రాజ్యలక్ష్మి ఆధ్వర్యంలో గ్రామీణ వైద్యులకు వైద్య, విజ్ఞాన సదస్సు శుక్రవారం నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ ఎంపీల సేవలను గుర్తించాలన్నారు. నరాలు, మెదడు, వెన్నుపూస వంటి వ్యాధులపై ఈవీఆర్ వైద్యులు అవగాహన కల్పించారు.

ఆర్‌ఎంపీలకు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి..

ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు గ్రామీణ వైద్యుల సంఘ అధ్యక్షుడు మంగరాజు విజయ్‌కుమార్ వినతిపత్రం ఇచ్చారు. ఆర్‌ఎంపీలకు ప్రభుత్వం శిక్షణ అందించి ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేయాలని కోరారు. కైకలూరు, మండవల్లి మండలాల్లో దాదాపు 80 మంది గ్రామీణ వైద్యులు పనిచేస్తున్నారని అందరికీ ఒక ప్రాంతంలో హాలు నిర్మాణానికి స్థలం కేటాయించాలని కోరారు. స్థల సేకరణ విషయంలో ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో 55 మంది గ్రామీణ వైద్యులు, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, సంఘ సెక్రటరీ లంకపల్లి రవికుమార్, ఉపాధ్యక్షుడు గణేష్, ట్రెజరర్ జనార్దనరావు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలి



మండలి హనుమంతరావు

గుడివాడ టౌన్: వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలి హనుమంతరావు నియమితులయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డి విడుదల చేసిన జిల్లా కమిటీలో మండలి నియామకం జరిగింది. యువజన కాంగ్రెస్ నుంచి సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు నిర్వహించిన మండలి హనుమంతరావు రాష్ట్ర వ్యాప్తంగా పేరున్న కాపు నాయకుడు. కృష్ణా జిల్లా కాంగ్రెస్ పార్టీలో కీలక వ్యక్తిగా వ్యవహరించిన ఆయన దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డికి అత్యంత సన్నిహితులు. కాంగ్రెస్ పార్టీ నుంచి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి బయటకు వచ్చిన నేపథ్యంలో అధికారంలో ఉన్న పార్టీని సైతం విడనాడి జగన్ మోహన్‌రెడ్డి అనుచరుడిగా ఆయన కొనసాగి జిల్లా స్టీరింగ్ కమిటీలో స్థానం దక్కించుకున్నారు. వంగవీటి రంగా అనుచరుడిగా, కాపు నాయకుడిగా పేరున్న హనుమంతరావు వైఎస్సార్ సీపీ జిల్లా నాయకత్వంలో క్రియాశీల పదవిలో నియమించడం పట్ల పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకానికి రానున్న 2024 ఎన్నికల్లో పార్టీ విజయానికి తనవంతు కృషి చేస్తానని హనుమంతరావు తెలిపారు.

జిల్లా కార్యవర్గ సభ్యుడికి సన్మానం



తాడిశెట్టి శ్రీనివాసరావును సన్మానిస్తున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు

పామర్రు: వైఎస్సార్ సీపీ కృష్ణాజిల్లా నూతన కమిటీ కార్యవర్గ సభ్యుడిగా ఎంపికైన తాడిశెట్టి శ్రీనివాసరావును స్థానిక ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు శుక్రవారం చిన్న పాల సేకరణ కేంద్రం వద్ద ఉన్న దివంగత నేత వైఎస్సార్ విగ్రహం వద్ద ఘనంగా సన్మానించారు. పామర్రు-3 సిగ్మెంట్ ఎంపీటీసీగా ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా ఉండి పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేసిన తాడిశెట్టి శ్రీనివాసరావు సేవలను గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆయనను జిల్లా కార్యవర్గ సభ్యుడిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు శాలువాలతో, పుష్పమాలలతో ఘనంగా సన్మానించారు. వైస్ ఎంపీపీ ఆరేపల్లి శ్రీనివాసరావు, విజయవాడ కృష్ణామిల్క్‌యూనియన్ జిల్లా బోర్డు డైరెక్టర్ బొమ్మారెడ్డి కృష్ణారెడ్డి, మండల ఆర్బీకే అధ్యక్షుడు ఏ.శ్రీనాథ్‌రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు ఎండీ హస్మతుల్లా, పార్టీ నాయకులు బి. మాధవరెడ్డి, ఏ శ్రీహరి, నాని, నాగేంద్ర, సజ్జా సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

గంగానమ్మ జాతర ప్రారంభం



తోట్లవల్లూరులో మానుపూజ నిర్వహిస్తున్న భక్తులు

తోట్లవల్లూరు: స్థానిక గంగానమ్మ జాతర కార్యక్రమాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. యాదవ సంఘం ఆధ్వర్యాన గంగానమ్మ జాతర మహోత్సవం మూడు రోజులపాటు జరగనుంది. మొదటి రోజైన శుక్రవారం మానుపూజ కార్యక్రమం జరిగింది. మహిళలు అధిక సంఖ్యలో తరలి వచ్చి మానుపూజ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శనివారం పోతురాజు గెడ ఊరేగింపు, ఆదివారం మొక్కుబడుల చెల్లింపుతో గంగానమ్మ జాతర పూర్తవుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

బహిరంగ ప్రదేశాల్లో పొగతాగితే జరిమానా



దుకాణం తనిఖీ చేస్తున్న ఎస్‌ఐ పల్లా నాగకల్యాణి

పెదపారుపూడి: ప్రజలకు ఇబ్బంది కలిగించే విధంగా బహిరంగా ప్రదేశాల్లో ధూమపాన చేసే వారికి జరిమానా విధిస్తామని ఎస్ఐ పల్లా నాగకల్యాణి అన్నారు. పెదపారుపూడి సెంటర్‌లో ఉన్న బడ్డీ దుకాణాలను శుక్రవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రభుత్వం బహిరంగ ప్రదేశాల్లో సిగరెట్లు, బీడీ, చుట్ట వంటివి తాగితే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. బహిరంగా ధూమపానం తాగితే రూ.200 వరకు జరిమానా విధిస్తామన్నారు.

ఘనంగా 'గిడుగు' జయంతి



అనూరాధకు పురస్కారం అందజేస్తున్న నిర్వాహకులు

గుడివాడ టౌన్: గిడుగు రామ్మూర్తి జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక షా గులాబ్ చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో తెలుగు భాషా వికాస్ సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా పశువైద్యశాఖాధికారి డాక్టర్ ఎంఎస్ఏ దివాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ప్రముఖ రచయిత్రి యలమర్తి అనూరాధకు గిడుగు సాహితీ పురస్కారం -2023 అందజేసి సత్కరించారు. గిడుగు రామ్మూర్తి సేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో వికాస్ పరిషత్ సమన్వయకర్త డీఆర్‌బీ ప్రసాదు, మేకా మాధవరావు, గాదె మోహన్‌బాబు, కొత్తా మురళీకృష్ణారావు, బొగ్గారపు తిరుపతయ్య, చింతలూరి సత్యన్నారాయణ, నరహరశెట్టి ప్రసాదు, కిరణ్‌బాబు, కె.సుమలత తదితరులు పాల్గొన్నారు.